విశాలాంధ్ర

ప్రకాశం బాపట్ల

శనివారం 02 ఆగస్టు 2025 8 పేజీలు

నేడు సీఎం చంద్రబాబు పర్యటన

- ప్రారంభించనున్న 'అన్నదాత సుఖీభవ'
- రైతుల అకౌంట్లో జమకానున్న డబ్బులు
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు గొట్టిపాటి, డోల, ఎమ్మెల్యేలు
- రైతులతో ముఖాముఖిగా మాట్లాడనున్న సీఎం
- భారీ ఏర్పాట్లు ● పగడ్బందీ బందోబస్తు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ప్రకటించిన అన్నదాత సుఖీభవ పథకాన్ని నేడు లాంఛనంగా ప్రకాశం జిల్లా దర్శి మండలం తూర్పువీరాయపాలెంలో ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి అధికార యంత్రాంగం పోలీసులు, కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. సూపర్ సిక్స్‌లో భాగంగా రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రకటించిన విషయం విధితమే. రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన రైతులకు నేడు చంద్రబాబు బటన్ నొక్కి రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేయనున్నారు. తొలి విడతలో 185.72 కోట్లు జిల్లాలో రైతులకు జమ కానున్నాయి. ఒక్క ప్రకాశం జిల్లాలో 265315 మంది లబ్ధిదారులున్నారు. ఈ పథకాన్ని ప్రారంభించేందుకు చంద్రబాబు నేడు దర్శికి రానున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లను జిల్లాకు చెందిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, డోల బాల వీరాంజనేయస్వామి, జిల్లా కలెక్టర్

- మిగతా 2 లో

కొండపిలో ముగిసిన నామినేషన్ల పర్వం

- సర్పంచ్ అభ్యర్థులుగా 15 మంది మహిళలు దరఖాస్తు
- 14 వార్డులకు 38 మంది

విశాలాంధ్ర - కొండపి : స్థానిక కొండపి పంచాయతీ సర్పంచ్ మరియు వార్డు మెంబర్ల ఎన్నిక జరిగే నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగిసినట్లు ఎన్నిక నిర్వహణ బాధ్యత వహించిన అధికారులు తెలిపారు. కొండపి పంచాయతీ సర్పంచి అభ్యర్థినిగా 15 మంది మహిళలు నామినేషన్ వేయగా 14 వార్డులకు గాను 38 మంది మహిళలు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. కొండపి పంచాయతీలో కట్టవారిపాలెం దాసి రెడ్డిపాలెం ముక్కోడి పాలెం తోపాటు కొండపి కలిసి పంచాయితీగా కొనసాగుతుంది. కొండపి మండలంలో కొండపి పంచాయతీ పెద్ద పంచాయతీగా ఉండటంతో పాటు ప్రత్యేకంగా కొండపి పంచాయతీకి దశాబ్ద కాలం తరువాత ఎన్నికలు జరగనుండటంతో ఇక్కడ ఎన్నిక ప్రత్యేకత సంతరించుకుంది. అధికార టీడీపి పార్టీతో పాటు ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కొండపి పంచాయతీ సర్పంచ్ ఎన్నిక ప్రతిష్టాత్మకంగా మారింది. ఈ నేపథ్యంలో ఎన్నికల నామినేషన్ల కోసం అభ్యర్థులను రంగంలోకి దించడానికి స్థానిక నాయకత్వం గత కొన్ని రోజులుగా కసరత్తు చేసింది. ఎట్టకేలకు తమ పార్టీల తరపున సర్పంచ్ మరియు వార్డు మెంబర్లుగా కొంతమందిని ఎంపిక చేసి నామినేషన్లు వేయించారు. ఈనెల 5వ తారీఖున నామినేషన్ల ఉపసంహరణతో సర్పంచ్, వార్డు మెంబర్లు పోటీలో ఎవరు ఉంటారనేది తేటతెల్లమవుతుంది. అప్పటివరకు ఇరు పార్టీ నుండి సర్పంచ్ మరియు వార్డు మెంబర్లుగా ఎవరిని ఫైనల్ చేయాలనేది ఇరు పార్టీల నాయకత్వం వ్యూహరచన చేసుకునే పనిలో పడ్డారు.

సింగరాయకొండలో స్పౌస్ పింఛన్లు పంపిణీ

మంత్రి బాల వీరాంజనేయ స్వామి

విశాలాంధ్ర - సింగరాయకొండ : కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సింగరాయకొండ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం లబ్ధిదారులకు సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పంపిణీ చేయడం జరిగింది.ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా 1.9 లక్షల మందికి స్పౌజ్ పింఛన్లు ఇచ్చిన ఘనత కూటమిదేనని, గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో భర్త చనిపోయిన ఒక్క మహిళకు స్పౌజ్ ఫించన్ ఇవ్వలేదు నొక్కి చెప్పారు. 2 నెలలు ఫించన్ తీసుకోకపోయినా 3వ నెల అన్నీ కలిపి ఇస్తున్నా ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి దక్కుతుందని పేర్కొన్నారు. అదే విధంగా నేడు రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ అమౌంట్ వేస్తున్నామని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, 15 రోజుల వ్యవధిలోనే రెండు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

'భైరవకోన'లో కెనరా బ్యాంక్ మేనేజర్లు

విశాలాంధ్ర- సిఎస్‌పురం : జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మరియు పర్యాటక కేంద్రమైన భైరవకోనను శుక్రవారం తిరుపతి కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ సురేష్ కుమార్, ఒంగోలు డివిజనల్ మేనేజర్ కే లీలా ప్రతాప్, అంబవరం కెనరా బ్యాంక్ మేనేజర్ బి.చెన్నయ్య భైరవకోనను సందర్శించారు జలపాతంను సందర్శించి అనంతరం దుర్గంబ అమ్మవారిని, కాలభైరవ స్వామిని, సంగమేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు.

34 మందికి 'స్పౌస్' పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర - పామూరు : పెన్షన్ పొందుతూ ఉన్న భర్త చనిపోతే ఆ పెన్షన్‌ను భార్యకు బదలాయించి పెన్షన్ ఇవ్వడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్ట మొదటి సారి అమలు చేయడం జరిగిందని మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక ఒకటవ సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో స్పౌస్ పెన్షన్ మంజూరైన 34 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం అభివృద్ధి సమదృష్టితో పాలన సాగిస్తున్నదన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి అరవింద రెడ్డి, సయ్యద్ అమీర్ బాబు పాల్గొన్నారు.

శివాలయంలో వైసీపీ నేతలు పూజలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని సలనూతల గాజులపల్లె గ్రామంలోని రామలింగేశ్వర స్వామి శివాలయంలో శుక్రవారం వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేస్తుందని వారందరూ అగ్ని పునీతులై బయటకు వచ్చి ప్రజాసేవ అంకితం కావాలని నాయకులు ముప్పా వెంకటేశ్వర్ రెడ్డి వేడుకున్నారు. అంతేకాకుండా అన్నా వెంకట రాంబాబు చెవిరెడ్డి లకు అంత మంచి జరగాలని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని మాజీ సర్పంచ్ అన్నపరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి అలియాస్ చిన్నపరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో శ్రావణమాసపు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సానికొమ్ము వెంకటసుబ్బారెడ్డి ముప్పా వెంకటేశ్వర్లు అనంతరెడ్డి బత్తుల చిన్న శ్రీను ముప్ప వెంకటేశ్వర్ రెడ్డి శ్యామల లక్ష్మిరెడ్డి పిక్కిలి పెద్ద రోశయ్య తదితరులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా 'ఐవి' జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఒంగోలు : జర్నలిస్టు ఉద్యమ నేత, ఏపీ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయుడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు పుట్టినరోజు సందర్భంగా యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మల్లయ్య లింగం భవన్‌లో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు ఐవి సుబ్బారావు చేత కేక్ కట్ చేయించి స్వీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐవి సుబ్బారావుని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్ ఎల్ నారాయణ, సహాయ కార్యదర్శి వెంకట రావు, నగర సిపిఐ కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, ఏపీ ప్రజా నాట్య మండలి కార్యదర్శి రామకృష్ణ, ఎపియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి ఏ.సురేష్, జిల్లా అధ్యక్షులు ఎన్వి రమణ, బాపట్ల జిల్లా యూనియన్ అధ్యక్షులు చెన్నుపాటి రాంబాబు, జిల్లా కార్యదర్శి డి.కనకయ్య, ఎల్రక్టానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి.వెంకట రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె ఇష్తేకర్ భాష, ఆర్గనైజింగ్ సెక్రటరీ మారెళ్ళ మురళి, బిగ్ టీవీ జిల్లా స్టాఫర్ పగడాల శ్రీనివాస్, 99 టివి జిల్లా స్టాఫర్ రంగారావు, ఐజేయు సభ్యులు కోనూరు శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి దారివేముల బాబి, జిల్లా కమిటీ సభ్యులు కోటిరెడ్డి, విజయ్ కుమార్ ఉన్నారు.

నేడు సీఎం చంద్రబాబు పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

అన్నారియాతో పాటు దర్శి నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి సాగర్‌తో పాటు ఎమ్మెల్యేలు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి, టీడీపీ నాయకులు పరిశీలిస్తున్నారు. ఉదయం 10.30 గంటలకు చంద్రబాబు నాయుడు తాడేపల్లిలో బయలుదేరి హెలికాప్టర్‌లో రానున్నారు. వీరాయపాలెంలో ఏర్పాటు చేసిన రైతులతో ముఖాముఖి కార్య క్రమంలో పాల్గొని అన్నదాత సుఖీభవ పథకాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. అనంతరం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి హాజరవుతారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లను ప్రజా ప్రతినిధులతో పాటు అధికార యంత్రాంగం ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తును నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి ఐజీ, ఎస్‌పి ఏర్పాట్లను పరిశీలించారు. సూపర్ సిక్స్‌లో భాగంగా పటిష్టమైన అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు కూడా నూతనోత్సాహంతో ఉన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ఏడాది అయినా పూర్తి చేయకపోవడం పట్ల ఇప్పటికే ప్రతిపక్షాల నుంచి తీవ్ర విమర్శలు ఎదురవుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నేడు లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.

ప్రజలకు రాజ్యాంగమే పరిరక్షణ

విశాలాంధ్ర - కనిగిరి: ప్రజలకు రాజ్యాంగమే పరిరక్షణ అని డిప్యూటీ తాసిల్దార్ కనమాల రవి, ప్రముఖ న్యాయవాది యర్రజాల బాల నారాయణ అన్నారు. శుక్రవారం కనిగిరిలోని ఒంగోలు బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ప్రతినెల ఒకటో తేదీ అంబేద్కర్ ధర్మ పోరాట సమితి ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసే కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం రక్షణ ప్రజల బాధ్యతని రాజ్యాంగం ఉంటేనే ప్రజల హక్కులు కాపాడగలుగుతాయని అన్నారు. రాజ్యాంగంతో అట్టడుగు వర్గాలు మహిళలకు రాజ్యాంగం భద్రత కల్పించగలిగిందని అన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర నాయకులు చదలవాడ బాల గురవయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు పాపబత్తిని నారయ్య మాట్లాడుతూ పాలకులు ప్రస్తుతం రాజ్యాంగాన్ని తుంగలోతకి సొంత రాజ్యాంగాలను ప్రవేశపెడుతున్నారని ఇది సరైన పద్ధతి కాదని రాజ్యాంగంలో పొందుపరిచిన ఆదేశిక సూత్రాలను సైతం పట్టించుకోకుండా ప్రజల హక్కులను భంగం కలిగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, మాల జేఏసీ జిల్లా నాయకులు కల్వకూరి శాంతరాజు, ప్రముఖ న్యాయవాది చింతగుంట్ల కిషోర్, నియోజకవర్గ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు కొటికల బాలబాదుర్ల, రిటైర్డ్ లైన్ ఇన్స్పెక్టర్ మురారి వెంకటేశ్వర్లు, కొండారెడ్డిపల్లి ఎంపీటీసీ హనుమంతుడిపాడు వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభా రాజు, పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు పునరుద్ధరణకు పోరాడాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : సంక్షేమ బోర్డు పునరుద్ధరణ కోసం పోరాడాలని భవనిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎస్‌కే పీరా పిలుపునిచ్చారు. శుక్రవారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో భవనిర్మాణ కార్మిక సంఘం సమితి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ బోర్డు వలన కార్మికులందరికీ చాలా ఉపయోగాలు ఉన్నాయన్నారు. కార్యదర్శి అన్వర్ భాష నాయకులు ఆవుల యోగ మాట్లాడుతూ యూనియన్ ను అభివృద్ధి పథంలో నడపాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు పిచ్చిరెడ్డి, సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

న్యాయం జరగలేదని ఆత్మహత్యయత్నం

- ఆసుపత్రిల్లో చికిత్స పొందుతున్న దివ్యాంగురాలు
- తనపై వేధింపులే కారణమంటున్న బంధువులు

విశాలాంధ్ర - సింగరాయకొండ : స్థానిక సింగరాయకొండ పోలీస్ స్టేషన్లో తనపై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోమని ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని సింగరాయకొండ మండల కాలికివాయ గ్రామానికి చెందిన కుంచాల అంకమ్మ అనే మహిళా దివ్యాంగురాలు మనస్తాపంతో ఎలుకల మందు తాగి ఆత్మహత్య యత్నం చేసిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. బాధితురాలు అంకమ్మ తెలిపిన వివరాల ప్రకారం తమ ఇంటి ఎదురుగా ఉన్న తన్నీరు ధర్మ తండ్రి సుబ్బారావు అనే వ్యక్తి తరచూ మద్యం తాగి ఒంటరిగా ఉన్న తనపై దాడి చేశాడని ఈ విషయాన్ని సింగరాయకొండ ఎస్ఐ మహేంద్రకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోకపోగా దివ్యాంగురాలని చూడకుండా దుర్భాషలాడి తమపై తప్పుడు కేసులు పెడతానంటూ బెదిరించి తిప్పి పంపించేసాడని, గత నెలలో కూడా ఇదే విధంగా అదే వ్యక్తి అర్ధరాత్రి తాగి తనపై దాడి చేయగా 100కి కాల్ చేస్తే పోలీసులు వచ్చి తప్పించారని, అది తెలిసి కూడా ఎస్సై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోలేదని, దివ్యాంగురాలైన తనకు సింగరాయకొండ పోలీస్ స్టేషన్లో న్యాయం జరగలేదని మనస్తాపంతో ఆత్మహత్య ప్రయత్నం చేసినట్టు సింగరాయకొండ నారాయణ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితురాలు కుంచాల అంకమ్మ తెలిపింది. తనపై దాడి చేసిన తన్నీరు ధర్మపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలంటూ బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

వెలిగొండ ప్రాజెక్టు పీడర్ కెనాల్ పరిశీలన

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని కొత్తూరు వద్ద గల పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ ఎస్సిప్ రెగ్యులేటర్ పీడర్ కెనాల్ జరుగుతున్న పనులను శుక్రవారం వెలుగొండ ప్రాజెక్ట్ ఎస్సీ అబు తాలిబ్, మరియు క్వాలిటీ కంట్రోలర్ ఈ ఈ రాజగోపాల్ రెడ్డి వెలుగొండ ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సీ అబుతాలిబ్ మాట్లాడుతూ ప్రాజెక్టు పనులను ఎప్పటికప్పుడు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే కెనాల్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వెలుగొండ ప్రాజెక్ట్ ఈ ఈ కృష్ణారెడ్డి,డీ ఈలు, ఏఈలు, మెగా ప్రాజెక్ట్ డిప్యూటీ మేనేజర్, ప్లానింగ్ ఇంజనీర్ ఎం శ్రీనివాస్, మెగా ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మరో రెండు సంక్షేమ పథకాలు అమలు

గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

విశాలాంధ్ర - గిద్దలూరు : రెండు వారాల్లో రెండు కొత్త సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేయబోతున్నట్లు గిద్దలూరు శాసనసభ్యులు అశోక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నూతనంగా మంజూరైన పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలో 56 మంది పురుషులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. అన్న దాత సుఖీభవ ఉచిత బస్సు ప్రయాణాన్ని ఆగస్టు 15లోపు ప్రారంభిస్తున్నట్లు ఆయన వివరించారు. సంక్షేమ పథకాలు తెలుగుదేశం పార్టీకి మాత్రమే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య యాదవ్, మున్సిపల్ ఏఈ కిరణ్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, పట్టణ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, మహిళా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర మహా సభలు విజయవంతం చేయాలి

బాణాల రామయ్య

విశాలాంధ్ర-త్రిపురాంతకం : ఆగస్టు నెలలో జరుగు రాష్ట్ర 28వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య పిలుపు నిచ్చారు. త్రిపురాంతకం మండలంలోని త్రిపురాంతకం గణపవరం గ్రామం 28వ మహాసభల కరపత్రాల పంపిణీ, నిధుల సేకరణ కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ, నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య ఆగస్టు నెలలో జరుగు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సానుభూతి పరులు పరిమి శ్రీను, కాశయ్య,యేసయ్య, రవి,సీపీఐ నాయకులు మరికొందరు కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

20 నుంచి ఒంగోలు వేదికగా సీపీఐ రాష్ట్ర మహాసభలు

సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.రవీంద్రబాబు

విశాలాంధ్ర - కనిగిరి : సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్మికుడు, రైతు, బడుగు, బలహీన వర్గాల ప్రజలపై ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.రవీంద్రబాబు అన్నారు. ఈ నెల 20 నుంచి 25 వరకు ఆరు రోజుల పాటు ఒంగోలు వేదికగా జరిగే సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. కనిగిరిలోని సిపిఐ పార్టీ కార్యాలయం దరిశి చెంచయ్య భవనం నందు శుక్రవారం నిర్వహించిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.రవీంద్రబాబు పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 20 నుంచి 25 వరకు ఒంగోలు వేదికగా జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కనిగిరి మండల సహాయక కార్యదర్శి షేక్ గులాం హుస్సేన్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి పందిటి మోహన్, ఏఐటీయూసీ నాయకులు ఖాసింపీరా, రైతు సంఘం నాయకులు బాలిరెడ్డి, ఏఐఎస్ఎఫ్ నాయకులు పవన్, ఇర్ఫాన్, తాహిద్, రామయ్య పాల్గొన్నారు.

'పేస్' విద్యాసంస్థల చైర్మన్ మద్దిశెట్టిని కలిసిన ఆకుపాటి వెంకటేష్

విశాలాంధ్ర-పామూరు : ఒంగోలు పేస్ విద్యాసంస్థల చైర్మన్ మద్దిశెట్టి శ్రీధర్‌ను శుక్రవారం ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మద్దిశెట్టి శ్రీధర్‌ను శాలువతో సత్కరించి శ్రీ మదన వేణుగోపాలస్వామి చిత్రపటాన్ని ఆకుపాటి వెంకటేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

ఏపీ బెటాలియన్ పోలీసుగా కంబాలదిన్నె యువకుడు

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని కంబాలదిన్నె గ్రామానికి చెందిన రాయి వెంకటస్వామి కుమారుడు శేషాద్రి ఏపీ బెటాలియన్ పోలీస్‌గా ఎంపికయ్యారు. ఏపీ బెటాలియన్ పోలీస్‌గా ఎంపికైన శేషాద్రికి మండల తెలుగు అధ్యక్షులు మన్నం రమణయ్య శుభాకాంక్షలు తెలిపారు.

32 మందికి పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండల కేంద్రమైన సంతనూతలపాడు సచి వాలయం 1,2,నకు సంబంధించి ఎన్టీఆర్ భరోసా పథకం కింద 32 మంది వితంతువులకు నూతనముగా మంజూరైన పెన్షన్లను శుక్రవారం బాపట్ల పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ రంప తోటి అంకారావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ జె కళ్యాణ్ గీతా మాధురి ఎస్ కే కరీముల్లా మహిళా పోలీస్ సుభాషిని టీడీపీ నాయకులు దుంపా సుబ్బారెడ్డి ఎస్ కే నాయబ్ రసూల్, ఎస్ కే కాలేషా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పొగాకు పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై శిక్షణ

విశాలాంధ్ర-టంగుటూరు : మండలంలోని యం.నిడమలూరు వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో ఆత్మ వారి సౌజన్యంతో పొగాకు పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు అను అంశంపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ముఖ్య అతిథిగా కందుకూరు "జాతీయ వాణిజ్య పంటల పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ జి. ప్రసాద్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఆత్మ జి.కృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ శాఖలలో నూతనంగా వచ్చే సాంకేతిక పరిజ్ఞానంను "ఆత్మ ప్రాజెక్టు" ద్వారా ఆయా శాఖలు రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమములో గ్రామ సర్పంచ్ పిల్లి కోటిలింగం పాల్గొన్నారు.

ఘనంగా అన్నా రాంబాబు జన్మదిన వేడుక

విశాలాంధ్ర - గిద్దలూరు : గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్‌సిపి మార్కాపురం ఇన్చార్జి అన్నా రాంబాబు జన్మదిన వేడుకలు గిద్దలూరులో ఘనంగా నిర్వహించారు. నంద్యాల రోడ్‌లోని ఒక హోటల్లో గిద్దలూరు వైస్ చైర్మన్ ఆర్ డి రామకృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వైస్ చైర్మన్ ఆర్డీ రామకృష్ణారావు మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గం పరిధిలో ఎందరికో ఉపాధిని అవకాశాలను కల్పించిన అన్నా వెంకట్ రాంబాబు జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

సమగ్ర పంటల యాజమాన్యంపై శిక్షణ

విశాలాంధ్ర - కంభం : మండలంలోని లింగోజీ పల్లె గ్రామంలో శుక్రవారం వ్యవసాయ శాఖ, ఆత్మ సంయుక్తంగా సమగ్ర పంటల యాజమాన్యం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రైతులనుద్దేశించి వ్యవసాయ అధికారి ఎస్కే మహమ్మద్ మాట్లాడుతూ కంది,మినుము, ప్రతి పంటలలో విత్తనం వేసే దగ్గర నుండి పంట కోత వరకు చేపట్టవలసిన పద్ధతులను తెలిపారు.

రికార్డులు పరిశీలించి న్యాయం చేయండి

విశాలాంధ్ర-పామూరు రూరల్ : మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామంలో ప్రభుత్వ భూములపై వివాదాలు చెలరేగాయి. సర్వే నంబరు 110లో ప్రభుత్వం అప్పట్లో పంపిణీ చేసిన భూములకు సంబంధించి తమకు పూర్తి అధికారాలు ఉన్నాయని, ఆయా రికార్డులను పరిశీలించి న్యాయం చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు. గ్రామస్తులైన తిరువీధి విజయలక్ష్మి, దారపనేని తిరుపతమ్మలుకు 1987లో కనిగిరి అసైన్మెంట్ కమిటీ భూములు మంజూరు చేసింది.. ఒక్కొక్కరికి ఐదు ఎకరాల చొప్పున పంపిణీ జరిగింది. ఇందుకు సంబంధించి వన్ బి, అడంగల్, 1ఎ, డీకే రిజిస్టరు, మాన్యువల్ అడంగల్, డిజిటల్ అడంగల్ వంటి ప్రభుత్వ పత్రాలలో మాకు సంబంధించిన వివరాలన్నీ స్పష్టంగా ఉన్నాయి. కానీ మా కుటుంబ యజమానులు మరణించిన తరువాత కొంతమంది వ్యక్తులు భూమి పై ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల మేమే దుక్కులు దున్ని సాగు చేశాం. భూమి మదేనని చెబుతూ సాక్ష్యాధారాలతో ఉన్నా కూడా, కొందరు వ్యక్తిగత కక్షలతో సమస్యలు సృష్టిస్తున్నారు. ప్రభుత్వమే మంజూరు చేసిన భూములకు ఇప్పుడు మాకు సమస్యలు ఎదురవుతుండడం బాధాకరం అని వారు వాపోయారు. ఈ విషయంపై తహసీల్దార్ రామచంద్రుని వాసుదేవరావు స్పందిస్తూ సంబంధిత ప్రభుత్వ పత్రాలను పూర్తిగా పరిశీలించి తప్పకుండా చేస్తానని భరోసా ఇచ్చారు.

సూపర్ సిక్స్ హామీలు అమలు

ఎమ్మెల్యే కందుల

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కొనకనమిట్లలోని ఎల్లమ్మ గుడి దగ్గర కొత్తగా మంజూరైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం ప్రజల భూములు స్థలాలను ఆక్రమించుకొని ఇబ్బందులు గురిచేసిందని, ఏ ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తుందో ప్రజలు గమనించాలన్నారు .గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ను ?3,000 కు పెంచేందుకు ఐదు సంవత్సరాలు పట్టిందని కూటమి ప్రభుత్వం వచ్చి ఆ పింఛన్లను 4000 పెంచిందని గుర్తు చేశారు. ఇప్పుడు కొత్తగా 138 పెన్షన్లను మండలంలోని పలువురికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఏం బాబురావు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి జవాజి భాషా పతి నాయుడు క్లస్టర్ ఇంచార్జి కుందూరు కాశిరెడ్డి, తెలుగు యువత నాయకుడు పి సుక్కు దేవ్ బూన్ చిన్నారి కట్ల సొసైటీ అధ్యక్షుడు స్థాని కొమ్ము వెంకటేశ్వర రెడ్డి నీటి సంఘం అధ్యక్షులు దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి భీమాంజనేయరెడ్డి వేంపాటి శ్రీకాంత్ రెడ్డి ముక్కాల శ్రీనివాసులు రెడ్డి ముక్కాలా నరసింహారెడ్డి బుర్రెడ్డి వెంకటేశ్వర రెడ్డి ఇన్చార్జి ఎంపీడీవో కే శ్రీనివాసరెడ్డి ఈ ఓ పిఆర్ డి.శ్రీదేవి టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

విశాలాంధ్ర - పెద్ద దోర్నాల : బీసీ కాలనీలో సెంటర్ వద్ద మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు శుక్రవారం సిడిపిఓ కమల కుమారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ కమల కుమారి మాట్లాడుతూ తల్లిపాలు మానవ జన్మలో మొదటి మరియు అత్యుత్తమ ఆహారమని, బిడ్డ శారీరక అభివృద్ధికి, మానసిక పరిపక్వతకు, బలమైన ఇమ్యూనిటీ నిర్మాణానికి తల్లిపాలు ఎంతో కీలకమని స్పష్టంగా తెలిపారు. తల్లిపాలలో ఉండే పోష్టిక పదార్థాలు (ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్, యాంటీబాడీలు శిశువును వ్యాధుల నుండి రక్షిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అంజమ్మ, లక్ష్మీదేవి, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

90శాతం పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర -తాళ్లూరు: తాళ్లూరు మండలంలో 90శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేసినట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ సానికొమ్ము సత్యం తెలిపారు. మండలంలో మొత్తం 6176 పెన్షన్లు ఉన్నాయన్నారు. నూతనంగా స్పౌజ్ పెన్షన్లు 116 మంజూరు అయినట్లు చెప్పారు. తాళ్లూరు, కొర్రపాటి వారి పాలెం, శివ రామ పురం గ్రామాలలో ఎంపీడీఓ పర్యటించారు. ఆయా కార్యక్రమాలలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు , తాళ్లూరు యువ నాయకుడు ఇడమకంటి శ్రీనివాస రెడ్డి, కెవీ పాలెం సర్పంచి శ్రీదేవి, గ్రామ కార్యదర్శులు ఐవీ రమణా రెడ్డి, రవీంద్ర రెడ్డి, వేల్ఫేర్ అసిస్టెంట్స్ కోటి రెడ్డి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో అభయ హస్తం

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : ఆపదలో ఉన్న ముస్లిం మహిళలకు శుక్రవారం ఆర్థిక సాయం చేసిన దోర్నాల సేఫ్టీ డ్రైవర్ అధ్యక్షుడు షేక్షావలి ఆర్థిక సహాయం అందజేశారు. పెద్ద దోర్నాల మండలానికి చెందిన రాష్ట్ర హ్యూమన్ రైట్స్, వైఎస్ఆర్సిపి టియుసి నాయకుడు, సేఫ్టీ డ్రైవర్ అధ్యక్షుడు షేక్ షేక్షావలి మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. మార్కాపురానికి చెందిన ఇద్దరు ముస్లిం మహిళల తల్లి అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో, ఆర్థిక సహాయం చేసి అభయ హస్తం అందించారు. బాధిత కుటుంబానికి ఈ సహాయం పెద్ద ఆశ్రయంగా నిలిచింది. ఊరు ఏదైనా కావొచ్చు, ఆపదలో ఉన్నవారిని మానవత్వంతో ఆదుకోవడం నా బాధ్యత" అని షేక్షావలి తెలిపారు.

తొలిసారిగా జిల్లాలో సీపీఐ రాష్ట్ర మహాసభలు

సీపీఐ రాష్ట్ర నాయకులు ఎనుబరి రవీంద్రబాబు

విశాలాంధ్ర- వెలిగండ్ల: సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎనుబరి రవీంద్రబాబు, నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసిన్ అన్నారు. శుక్రవారం మండలంలోని పలువురు అధికారులను కలిసి రాష్ట్ర మహాసభలకు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ఏర్పడిన తర్వాత ప్రకాశం జిల్లాలో తొలిసారి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర మహాసభలు వైభవంగా 30 వేల మందితో భారీ ప్రదర్శన 100 డప్పులు వెయ్యి గొంతులు ఒంగోలులో పురవీధులలో నృత్యం చేయనున్నారు. ఈ మహాసభలు ఈనెల 20 నుండి 25 వరకు అట్టహాసంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పొల్లా సుబ్రమణ్యం, ఎంపీడీవో మహబూబ్ బాషా, ఈవోపీఆర్డి ఒంగోలు అన్నమ్మ, ఎమ్మార్వో ఎన్. వాసు, ఎంఈఓ దాస్ ప్రసాద్, ఉపాధ్యాయులు గొరిగే సుబ్రమణ్యం కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మండల కార్యదర్శి జి పి రామారావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి పందిటి మోహన్, రైతు సంఘం జిల్లా నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, కనిగిరి మండల సహాయ కార్యదర్శి గులాం హుస్సేన్ పాల్గొన్నారు.

బాధితులకు నష్టపరిహారం మంజూరు చేయాలి

విశాలాంధ్ర -తాళ్లూరు: శివరామపురం గ్రామానికి చెందిన అబోతు విమలమ్మ కు ఎస్సీ, ఎస్టీ కేసులో బాధితులకు ప్రభుత్వం నుండి రూ.9.50 లక్షలు నష్టపరిహారం మంజూరు అయినదని బాధితుల తరపున పోరాడిన దళిత నాయకులు నీలం నాగేంద్రం, దార అంజయ్యలు తెలిపారు. బాధితులతో కలసి శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌ను బివి రమణా రావును కలిసి త్వరగా మంజూరు అయిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. భూమి విషయంలో అదే గ్రామానికి చెందిన ఆలోకం హరిబాబు, చిన్నమ్మాయిలు విమలమ్మ పంటను నష్టపరచి, కులం పేరుతో దూషించారనే విషయమై మార్చి 2024న కేసు నమోదు అయినది. దీంతో ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కింద రూ.9.50 లక్షలు మంజూరు అయినది. జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దార అంజయ్య, జనమాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న వ్యక్తి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అని ఎర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరీ క్షన్ బాబు తెలిపారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గూడూరు ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని హామీలను నెరవేరుస్తున్నారని తెలియజేశారు. 81 మంది లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన వితంతు పింఛన్ లను లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. దోర్నాల సర్పంచ్ చిత్తూరీ హారిక, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, సొసైటీ అధ్యక్షుడు బట్టు సుధాకర్ రెడ్డి, షేక్. మహబూబ్ బాషా, మాజీ సర్పంచ్ హార గోపాల్, కొప్పుల వెంకట సుబ్బారెడ్డి ,వన్నె పల్లి కాశయ్య, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, చంటి, జెడి లక్ష్మయ్య ఐరకసాని దేవయ్య యాదవ్, జంగిలి పిచ్చయ్య, షేక్ మంజూరు భాష, షేక్ జిలాని, బిజెపి మండల కన్వీనర్ భర్త. సురవరం గండి వీరారెడ్డి, జనసేన మండల కన్వీనర్ కే.మురళి, మండల కూటమినాయకులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : సమాచార హక్కు చట్టం 2005పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల తాహసీల్దార్ ఎన్.వాసు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా అన్నారు. రాష్ట్ర సమాచార కమిషనర్ ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టంపై శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఏ ప్రభుత్వ శాఖ నుంచైనా సమాచారాన్ని 30 రోజుల్లోపు పొందవచ్చని సమాచారం రాని ఎడల రాష్ట్ర సమాచార కమిషనర్ కు దరఖాస్తు చేసుకొని సమాచారం తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఒంగోలు అన్నమ్మ, మండల విద్యాశాఖ అధికారి దాస్ ప్రసాద్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పవన్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి శిల్ప, ఉపాధి హామీ ఏపిఓ నాగరాజు వెలుగు ఏపిఎం జీవరత్నం వెలుగు సీసీలు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సివిల్ కానిస్టేబుల్‌గా నరసింహులు

విశాలాంధ్ర-కొమరోలు : మండలానికి చెందిన దూదేకుల నరసింహులు సివిల్ కానిస్టేబుల్‌గా ఎన్నికయ్యారు. కొమరోలు మండలం గుండ్రెడ్డి పల్లె గ్రామానికి చెందిన దూదేకుల మేకల నడిపి నరసింహులు కుమారుడు దూదేకుల నరసింహులు సివిల్ కానిస్టేబుల్‌గా ఇటీవల విడుదల చేసిన ఫలితాలలో ఎన్నిక కావడం పట్ల కుటుంబ సభ్యులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పెన్షన్‌లు పంపిణీ

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు పంచాయతీ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం స్థానిక సచివాలయంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ నాయకులు కామని విజయ్ కుమార్ మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు హాజరై మాట్లాడుతూ 2019 నుండి ఇప్పటి వరకు భర్త చనిపోయి పెన్షన్ రాని 39 మంది వితంతువులకు, చంద్రబాబు పెన్షన్‌లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మమత, కామని విజయ్ కుమార్, బెజవాడ వెంకటేశ్వర్లు, ఇఓ మరియు పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామికి 'దారపనేని' పూజలు

విశాలాంధ్ర-పామూరు రూరల్ : నెల్లూరు జిల్లా వరికుంటపాడులో వెలసి ఉన్న శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు రెండవ శ్రావణ శుక్రవారం నారసింహా వ్రతంను పురస్కరించుకొని రాయవరపు వెంకటరత్నం, లక్ష్మీదేవి దంపతులు మనవడు శివాన్ష్ జన్మదినం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామికి అభిషేకం జరిపించారు. ఈ అభిషేకంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, దేవస్థానం ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ దంపతులు పాల్గొని స్వామివారి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అభిషేకం కార్యక్రమంలో, కాకొల్లు గణేశ్వర రావు, గడిపూటి మురళి, దుగ్గినేని రామయ్య, శింగమనేని రవి దంపతులు, కాకొల్లు అంకయ్య దంపతులు, రాయవరపు వెంగమ్మ, వరమ్మ కాకొల్లు విజయ స్వామివారి అభిషేకంలో పాల్గొన్నారు.

3న ఏపీటీఎఫ్ నూతన కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-సి ఎస్ పురం : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) సి ఎస్ పురం మండల శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 3, 2025 (ఆదివారం)న నూతన కౌన్సిల్ సమావేశం వద్దేపాలెం పాఠశాలలో జరుగుతుందనీ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ సిఎస్‌పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు, జె ఎస్ ఆనంద్ బాబు జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ కోరారు.

ముఖ్యమంత్రి ఘన స్వాగతం పలుకుదాం

మంత్రి గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర-దర్శి : అన్నదాత సుఖీభవ కోసం మన దర్శికి వస్తున్న చంద్రన్నకు ఘన స్వాగతం పలుకుదామని మంత్రులు డోలా, గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 2వ తేదీ శనివారం దర్శి మండలం, తూర్పు వీరాయపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఎకౌంట్లో నగదు జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతాంగం తరలిరావాలని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, దర్శి టిడిపి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువ నాయకులు తదితరులు శుక్రవారం ఏర్పాట్లు పరివేక్షణలో నిమగ్నమై పనిచేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అన్ని ఏర్పాట్లు దగ్గరుండి పరిశీలించారు. రైతులు హాజరయ్యే అన్నదాత సుఖీభవ కార్యక్రమం అనంతరం జరిగే పార్టీ కార్యకర్తల సమావేశం తదితర కార్యక్రమాలను మినిట్ టు మినిట్ ఎక్కడ ఇబ్బందులు లేకుండా హెలిప్యాడ్ ప్రాంతాన్ని, రైతు సదస్సు ప్రాంతాన్ని, టిడిపి కార్యకర్తల ప్రాంతాన్ని హెలిప్యాడ్ నుండి ప్రజలు స్వాగతం తెలిపే ప్రాంతాన్ని అణువు అణువు న జిల్లా కలెక్టర్ అన్సారియా, జిల్లా ఎస్పీ దామోదర్లతో చర్చిస్తూ జిల్లా మంత్రులు డోలా, రవికుమార్, గొట్టిపాటి లక్ష్మిలు ఏర్పాట్లను చూశారు. ఈ సందర్భంగా మంత్రి డోల మాట్లాడుతూ మన చంద్రబాబు ప్రభుత్వం కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమ ప్రభుత్వం రైతుల కోసం రైతుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం అందుకే ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకాన్ని నేడు మన దర్శిలో ముఖ్యమంత్రి గారు ప్రారంభించడం మరోసారి రైతుల పక్షపాత ప్రభుత్వంగా నిరూపణ అయింది. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులను గాలికి వదిలేశారు నేడు రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. నిన్న చూశారు బల్లి రైతులను ఆదుకోవడం, మిర్చి రైతుల ఆదుకోవడం, దాన్యం బకాయిలు విడుదల చేయడం సకాలంలో సాగునీరు అందించడం ఎలా రైతుల కోసం రైతుల అభ్యున్నతి కోసం మన ప్రభుత్వం కృషి చేసిన అని చెప్పవచ్చు ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గంలో చంద్రబాబు గారి పర్యటన రైతుల పథకం అమలు ఇక్కడనుండి ప్రారంభమవడం ఎంతో గర్వంగా చెప్పవచ్చు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ చంద్రబాబు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతులు పార్టీ నాయకులు ఓటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రకాశం జిల్లా దర్శికి తొలిసారిగా విచ్చేస్తున్న చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ దర్శి అభివృద్ధిలో చంద్రబాబు పర్యటన మరో మైలురాయిగా ఆమె అభివర్ణించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా సూపర్ సిక్స్ హామీలలో భాగంగా రైతుల సంక్షేమ పథకమైన రైతుల భరోసా పథకమైన అన్నదాత సుఖీభవ మన దర్శిలో ప్రారంభించుకోవడం ఎంతో ఆనందంగా ఉంది ఈ కార్యక్రమానికి చంద్రబాబు హాజరవ్వడం ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ప్రాంత ప్రజల అభివృద్ధిలో మరో కీలక మలుపుగా ఆమె ఎవర్నించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజా నీకం ముఖ్యంగా రైతాంగం కూటమి నాయకులు పార్టీ నాయకులు పెద్దలు హాజరై విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. దర్శిలో జరుగుతున్న ఈ పండుగకు పెద్ద ఎత్తున ప్రజానీకం పాల్గొనాలని కోరారు.

తైక్వాండో పోటీల్లో విజ్ఞాన భారతి స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - చీరాల టౌన్ : విజయవాడలో జరిగిన 10వ టైక్వాండో జాతీయస్థాయి పోటీలలో చీరాల నుండి 35 మంది క్రీడాకారులు వివిధ విభాగాలలో పాల్గొనగా చీరాల విజ్ఞాన భారతి హై స్కూల్ విద్యార్థులు ఎం.యశ్వంత్ తేజ్ గోల్డ్ మెడల్,ఎస్.కే.అబ్దుల్ ఖాదర్ గోల్డ్ మెడల్,వి.శరత్ సిల్వర్ మెడల్,ఎస్.కే.సాదిక్ బ్రాంచ్ మెడల్ సాధించారు.విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో గత నెల 25,26,27 తేదీలలో టైక్వాండో జాతీయ స్థాయి పోటీలకు దేశ నలుమూలల నుండి 1200 వందలపైగా క్రీడాకారులు పాల్గొన్నారు.ముఖ్య అతిథులుగా రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధ్యక్షతన ఉమ్మడి ప్రకాశం జిల్లా సెక్రెటరీ షేక్ అబ్దుల్ సలాం ఆధ్వర్యంలో కోచ్ సయ్యద్,సలావుద్దీన్,చాపల వెంకటప్రసాద్, విజ్ఞాన భారతిహై స్కూల్ డైరెక్టర్ పి.భూపేంద్ర,ప్రిన్సిపల్ ఎస్.కే. కరీముల్లా,పీ.ఇ.టీ మస్తాన్,వీరా రెడ్డి,స్కూల్ అధ్యాపక సిబ్బంది పథకాలు సాధించిన విద్యార్థులను,శిక్షణ ఇచ్చినటువంటి తైక్వాండో కోచ్ ఎస్.డి.సలావుద్దీన్,చాపల వెంకట ప్రసాద్‌లను స్కూల్ యాజమాన్యం అభినందించారు..

అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

విశాలాంధ్ర - పర్చూరు : ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం శుక్రవారం మండలంలోని ఉప్పుటూరులోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు.ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత,తల్లి బిడ్డకు పాలు పట్టించడం ద్వారా ఇరువురకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలు,ముర్రుపాలపై అపోహలు తదితర అంశాల గురించి సిడిపిఓ సుభద్ర,ఉప్పుటూరు హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్,చెరుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ గౌతమ్,అంగన్వాడీ సూపర్వైజర్ బి.సునంద గ్రామప్రజలకు వివరించారు.అనంతరం తల్లి పాలు పుత్తడి..పోతపాలు ఇత్తడి అని అవగాహన ర్యాలీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఉప్పుటూరు పంచాయతీ సర్పంచ్ ఎర్రాకుల తిరుమలేశ్వరరావు,అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు,సిహెచ్ఓ శృతి,మహిళా పోలీస్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

నందిరాజుతోటలో నూతన పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఈస్ట్ బాపట్ల గ్రామ పంచాయతీలోని నందిరాజుతోటలో శుక్రవారం ఎన్టీర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. నూతనంగా మంజూరు అయిన వితంతు పెన్షన్లను రాష్ట్ర కల్లు,గీత కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ తాతా జయప్రకాష్ నారాయణ,పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు,సంఘం డైరీ డైరెక్టర్ మరీదు వెంకటేశ్వర్లు,కందుల బాబు,చలమయ్య,బొలగాని

శ్రీనివాసులు తదితరులు పాల్గొని అర్హులైన వారికి పెన్షన్లు అందజేశారు.

రైతు మిత్ర గ్రూప్‌నకు కిసాన్ డ్రోన్ మంజూరు

విశాలాంధ్ర - యద్దనపూడి : కూటమి ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణను సులభతరం చేసేందుకు రైతులకు సబ్సిడీపై డ్రోన్‌లు మంజూరు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారి ఎన్‌వివి కుమారి తెలిపారు. మండలంలోని అనంతవరం గ్రామంలో రైతు మిత్ర గ్రూపుకు డ్రోన్ మంజూరు కాగా,కన్వీనర్ గుదే ఉమాదేవి,కోకన్వీనర్ గుదే శివ కుమారికి అందజేశారు.ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఐదుగురు రైతులు కలిసి గ్రూపు ఏర్పాటు చేయటం జరుగుతుందని,డ్రోన్ పూర్తి ధర రూ.9,80,000 కాగా, 80 శాతం సబ్సిడీ పోను, రైతులు రూ .1,96,000 రైతులు చెల్లించా లని,ప్రభుత్వం సబ్సిడీ రూ.7,84,000 మంజూరు చేస్తుందన్నారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుదే తారక రామారావు,కొరటాల వంశీకృష్ణ,బ్యాంకు మేనేజర్ జి.వీరయ్య,డ్రోన్ కంపెనీ ప్రతినిధులు లీలా కుమార్,ఏఈఓ మధు వివి ఏ సీమపాల్గొన్నారు.

4న ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉపకరణాల నిర్ధారణ శిబిరం

విశాలాంధ్ర - వేటపాలెం : ఈ నెల 4వ తేదీ సోమవారం చీరాలలోని ఆంధ్ర రత్న మున్సిపల్ హైస్కూల్, పేరాలలో సమగ్ర శిక్షకృత్రిమ అవయవాల తయారీ కేంద్రం వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాల నిర్ధారణ శిబిరం ఉదయం 9 గంటల నుంచి నిర్వహించబడుతుందని ఎంఈఓలు జెవి సుబ్బయ్య,ఐ పురుషోత్తం ఒక ప్రకటనలో తెలియజేశారు.వేటపాలెం మండలంలోని ప్రాథమిక, ప్రాథమి కోన్నత,ఉన్నత పాఠశాలల విద్యార్థులు అనగా 0 నుండి 18 సంవత్సరాల లోపు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - నిజాంపట్నం : ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టిడిపి నిజాంపట్నం మండల అధ్యక్షుడు పరిశా నాగకిషోర్ అన్నారు. మండలంలోని దిండి గ్రామంలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు పెన్షన్ నగదును పంపిణీ చేయడంతో పాటు వితంతువులకు కొత్తగా మంజూరైన పెన్షన్లను అందజేశారు. బూత్ కన్వీనర్ ఏనుమల నాగేశ్వరరావు,మాజీ వైస్ ప్రెసిడెంట్ కాసుల నాగేశ్వరరావు, యేమినేని ఆదినారాయణ,ఏనుమల ఏడుకొండలు, గ్రామ టీడీపీ కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సైనిక్ వెల్ఫేర్ అధికారిని కలిసిన తాండ్ర

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మాజీ సైనికుల సంక్షేమ విషయాలపై రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ అధికారి డైరెక్టర్ బ్రిగేడియర్ వి.వెంకట రెడ్డిని మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు బృందం కలసి మాజీ సైనికుల సంక్షేమంపై వినతిపత్రం అందజేశారు.రాష్ట్ర మాజీ సైనికులు,మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు సంబంధించిన పలు సంక్షేమ విషయాలపై ఆయనతో పలు విషయాలు చర్చించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ రాష్ట్ర కమిటి ప్రధాన కార్యదర్శి డాక్టర్ సూరెడ్డి శివకుమార్,రాష్ట్ర కమిటీ టెక్నికల్ ఇంచార్జి అడపా శంకర్, రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు సీనియర్ మాజీ సైనికులు మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

9579 మంది రైతులకు అన్నదాత సుఖీభవ

విశాలాంధ్ర - అద్దంకి : అన్నదాత సుఖీభవ పథకం ద్వారా మండలంలో 9579 మంది రైతులకు లబ్ది చేకూరనుందని మండల వ్యవ సాయ అధికారి వెంకటకృష్ణ శుక్రవారం తెలిపారు.కూటమి ప్రభుత్వం సూ పర్ సిక్స్ పథకాల అమలలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా శనివారం రైతుల ఖాతాలకు నేరుగా నగదు జమ చేయనుందని ఏవో తెలిపారు.తొలి విడతలో కేంద్రం ఇచ్చే రూ.2వేలు,రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.5వేలు కలిపి మొత్తం రూ.7 వేలను ఒక్కో రైతుకు జమ చేయనున్నట్లు ఏవో తెలిపారు.

అంబేద్కర్ చిత్రపటాన్ని తొలగించిన సీఐని సస్పెండ్ చేయాలి

అంటరానితన నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చార్వక

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : అంబేద్కర్ చిత్రపటాన్ని తొలగించి అసభ్యంగా మాట్లాడిన సిఐని సస్పెండ్ చేయాలని అంటరానితన నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చార్వక అన్నారు. బాపట్ల పట్టణంలోని హోటల్ గౌతమ్ గ్రాండ్‌లో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కారంచేడు మండలం దగ్గుబాడు గ్రామ సర్పంచ్ గేరా రవీంద్రనాథ్ ఠాగూర్ పంచాయతీ ఆఫీసులో ఉన్న అంబేద్కర్ చిత్రపటాన్ని తొలగించాలని ఇంకొల్లు సీఐ అసభ్యంగా మాట్లాడన్నారు. సోమవారం జరుగు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడానికి దళిత సంఘాలు తరలిరావాలి కోరారు.కారంచేడు మండలం దగ్గుబాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ షెడ్యూల్ కులానికి చెందిన గేరా రవీంద్రనాథ్ ఠాగూర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఆఫీస్‌లో అంబేద్కర్ చిత్రపటం గత నాలుగు సంవత్సరాల నుంచి ఉందని పేర్కొన్నారు. ఇంకొల్లు సీఐ రమణయ్య ఉద్దేశపూర్వకంగా అంబేద్కర్ చిత్రపటాన్ని తొలగించాలని పలుమార్లు గ్రామ సర్పంచ్‌ని హెచ్చరించారని గ్రామ సర్పంచ్‌గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన రిజర్వేషన్ల వల్ల నేను గ్రామ సర్పంచ్ అయ్యానని ఆయనతో అనగానే సీఐ రమణయ్య పోలీస్ స్టేషన్ దగ్గర సర్పంచ్‌ని అసభ్యమైన పదజాలంతో దూషించారన్నారు. ప్రజా ప్రతినిధులుగా దళితులు ఉండటం ఇష్టం లేక ఈ విధంగా కొంతమంది దళితుల పైన దాడులు చేస్తున్నారని అన్నారు. సోమవారం జరిగే నిరసన కార్యక్రమానికి మాజీ ఎస్సీ కమిషన్ చైర్మన్, రాష్ట్ర మాల మహానాడు నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాలు నాయకులు,ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎస్సీ నాయకులు హాజరవుతున్నారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 25 అడుగుల విగ్రహం వద్ద నుంచి ర్యాలీగా కలెక్టరేట్‌కి వచ్చి అక్కడ వినతి పత్రం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజన్ బాబు భీమ్ ఆర్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు కొచ్చర్ల వినయ్‌రాజు, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గుదే రాజారావు, గేరా స్వరాజ్, కూరాకుల ఇస్సాకు, తళ్లూరి యోహాను, గుడిపాటి మోజెస్,నాని,పద్మ చైతన్య, రవికుమార్,కాగిత జక్రయ్య, కంచర్ల చంటి, కొరగంటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు విరమించుకోవాలి

ఏఐటీయూసీ డిమాండ్

విశాలాంధ్ర - రేపల్లె : కూటమి ప్రభుత్వం నివాస గృహాలకు విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు చేయాలన్న ఆలోచన విరమించుకోవాలని వామపక్షాల నాయకులు,ప్రజాసంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వానీ డిమాండ్ చేశాయి.శుక్రవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయం వద్ద ప్రమాదకర స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి రూ.32 వేల కోట్లు భారం మోపిందని తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలను పెంచమని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రూ. 15,485కోట్లు సర్దు బాటు చార్జీల పేరుతో భారం మోపడమే కాక స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోపిడి చేసేందుకు కుట్ర చేస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదాని స్మార్ట్ మీటర్లు ఏర్పాటును ఉపసంహరించుకోవాలని, బిగించిన మీటర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు వ్యతిరేకంగా ఈ నెల 5వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా భట్టిప్రోలు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద వామ పక్షాల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, మురుగుడు సత్యనారాయణ, బట్టు నాగా మల్లేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం (ఏఐటీయూసీ) జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, బట్టు నాగమల్లేశ్వరరావు,కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు జి. నాగరాజు, ఎస్ఎఫ్ఐ నాయకులు మనోజ్, భవననిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బందారు శ్రీనివాసరావు, ఎఐవైఎఫ్ అధ్యక్షులు వి. శ్రీనివాసరావు, చేనేత కార్మిక సంఘం నాయకులు కె. వీర మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లాల బైక్ దొంగలు అరెస్ట్

విశాలాంధ్ర - బాపట్ల : అంతర్ జిల్లాల ద్విచక్రవాహనాలు చోరీకి పాల్పడుతున్న దొంగ లను బాపట్ల జిల్లా సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను సీసీఎస్ డిఎస్పీ జగదీష్ నాయక్ వెదుళ్ళపల్లిలోని సీసీఎస్ పోలీస్ సెషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరించారు. బాపట్ల జిల్లా చీరాల సబ్ డివిజన్ పరిధిలోని చీరాల రూరల్ పోలీసు స్టేషన్, ప్రకాశం జిల్లాలోని కొత్త పట్నం పోలీస్ స్టేషన్ ల పరిధిలో ద్విచక్ర వాహన దొంగతనానికి పాల్పడిన ముద్దాయిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో శుక్రవారం చీరాల రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని తోటవారిపాలెం బైపాస్ రోడ్ జంక్షన్ వద్ద బాపట్ల జిల్లా సీసీఎస్ పోలీస్ అధికారులు, చీరాల రూరల్ ఎస్.ఐలు సంయుక్తంగా ముద్దాయిని అరెస్టు చేసినట్లు తెలిపారు.ఒంగోలు ఇందిరా నగర్‌కు చెందిన వియ్యూరి మణికంఠ ఈపూరుపాలెం గ్రామంలో నివాసం ఉంటూ చెడు వ్యసనాలకి అలవాటు పడి, పనిచేయగా వచ్చే డబ్బు సరిపోక దొంగతనాలు చేయటం ప్రారంభించాడు. ఈపూరుపాలెం ఓల్డ్ గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధి లో 2024లో బైక్ దొంగతనాలు చేసి చీరాల రూరల్ పోలీసులకి దొరికాడు. అప్పుడు ఇతను మైనర్ కావటం వలన ఇతన్ని విజయవాడలో జువెనైల్ హోమ్ కి పంపించారు. కేసులో ప్రతిభ కనపరచిన సీసీఎస్ డీఎస్పీ జగదీష్ నాయక్, సీఐలు ప్రేమయ్య, శేషగిరిరావు, ఎస్సైలు చంద్రశేఖర్‌రావు, రాంబాబు, రవిప్రకాష్, కానిస్టేబుల్‌లు కోటేశ్వరరావు, దాసు, చిరంజీవి, సురేష్, రామరాజులను ఎస్పీ తుషార్‌డూడి అభినందించారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మండలంలోని కొండుబొట్లవారిపాలెం గ్రామంలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని నూతనంగా మంజూరు అయిన పెన్షన్‌ను లబ్ధిదారులకు పెన్షన్‌లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,బాపట్ల తాసిల్దార్ సలీమా ఎంపీడీఓ బాబురావు,జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు,గ్రామ పార్టీ అధ్యక్షుడు వీర కొండలు,జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్, టీడీపీ నాయకులు పల్లం సరోజిని, ఉమ్మారెడ్డి వెంకటేష్,తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర - కర్లపాలెం : పేదలకు సేవా కార్యక్రమాలు చేసే వారిని ప్రోత్సహిస్తే మరిన్ని కార్యక్రమాలు చేపడతారని జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి అన్నారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలోఎంవిరాజుపాలెంలోని ఒక నిరుపేద కుటుంబంకు పది కేజీల బియ్యంను అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రెసిడెంట్ పఠాన్ అహ్మద్ బాషా మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం,నిత్యావసర సరుకులు, దుప్పట్లు, అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ పఠాన్ కరిముల్లా, షేక్ బాషా,ఇబ్రహీం, ఉప్పలపాటి వెంకటేశ్వరరాజు, వంశీకృష్ణ షేక్ బహదూర్ బాషలు పాల్గొన్నారు.

పేదలకు పింఛన్లతో భరోసా

ఎమ్మెల్యే మద్దులూరి కొండయ్య

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లతో పేదలకు కొండంత భరోసా లభిస్తుందని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు.చీరాల నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం శరవేగంగా సాగుతున్న క్రమంలో చీరాల మండలం దేవాంగపురి గ్రామ పంచాయితీ అయోధ్య నగర్‌లో అధికారులు,సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి స్వయంగా పింఛనును అందించారు.వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదరికంలేని సమాజమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.సంపదను సృష్టించి, పేదలకు పంచుతున్నామని వెల్లడించారు.గత వైకాపా ప్రభుత్వంలా అబద్ధాలతో కాలం గడప బోమని,కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చీరాల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్,కూటమి నాయకులు,అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర - జె.పంగులూరు : రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని ముప్పవరం గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. పెన్షన్‌దారులలకు ప్రతి ఇంటింటికీ వెళ్లి పెన్షన్ పంపిణీలో పాల్గొన్నామని, ఒకట తేదీ లోపు పెన్షన్ అందుతుందని వికలాంగులు, వృద్ధులు, వితంతువులు వర్షం వ్యక్తం చేశారని గ్రామ టీడీపీ నాయకుడు జగన్ మోహన్‌రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు వేల్పుల మరియుదాసు, జనసేన పార్టీ నాయకులు తిరుమల శెట్టి నాయుడు,గ్రామ సెక్రెటరీ జానీబేగం వెల్ఫేర్ అసిస్టెంట్ రమ్యులు పాల్గొన్నారు.

స్వామిత్వ సర్వేపై గ్రామసభలు

విశాలాంధ్ర - సంతమాగులూరు : గ్రామాలలో మెరుగైన సాంకేతికతతో కూడిన సర్వే, మ్యాపింగ్ కోసం ఏర్పాటు చేసిన పథకమే స్వామిత్వ సర్వే అని ఎంపీడీవో జ్యోతిర్మయి చెప్పారు.శుక్రవారం సంతమాగులూరు మండలంలోని అన్ని పంచాయతీల్లో స్వామిత్వ సర్వేపై అవగాహన గ్రామసభలు నిర్వహించారు.అందులో భాగంగా ఏల్చూరు సచివాలయం-2లో ఏర్పాటు చేసిన సభలో ఎంపీడీవో అతిథిగా విచ్చేసి మాట్లాడారు.స్వామిత్వ అనేది సామాజిక, ఆర్థిక సాధికారతను, స్వీయ సాధికారతను ప్రోత్సహించడానికి కేంద్రరంగ పథకంగా 2020 ఏప్రిల్ 24న భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన ఆస్తి సర్వే అని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ మందా సూరిబాబు,మండల టీడీపీ నేత దుద్దేల చిన్న గాలెయ్య, కార్యదర్శి పూర్ణచంద్, ఇతర కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

15న సింగరకొండలో సామూహిక వరలక్ష్మీ వ్రతం

విశాలాంధ్ర - అద్దంకి : సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రావణమాసం సందర్భంగా ఈ నెల 15న సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి తిమ్మనాయుడు శుక్రవారం తెలిపారు.వ్రతంలో పాల్గొనే మహిళలకు దేవస్థానం తరపున ఉచితంగా పూజా సామగ్రి ఇవ్వనున్నట్లు తెలిపారు పేర్లు నమోదు చేయించుకోవాలని కోరారు.ఉదయం 9 గంటలకు వరలక్ష్మి వ్రతం ప్రారంభమవుతుందని తెలిపారు.

8871 రైతులకు అన్నదాత సుఖీభవ

విశాలాంధ్ర - సంతమాగులూరు : కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం ఆగస్టు 2న రైతుల ఖాతాలకు నేరుగా నగదు జమచేయనుందని మండల వ్యవసాయ అధికారి షేక్.సైదా శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి విడతలో కేంద్రం ఇచ్చే రూ.2వేలు,రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.5వేలు కలిపి మొత్తం రూ.7వేలను ఒక్కో రైతుకు ఇవ్వనుందన్నారు. అందులో భాగంగా సంతమాగులూరు మండలం నుంచి 8871 మంది రైతులకు ఆ పథకం ద్వారా లబ్ది చేకూరనున్నట్లు షేక్.సైదా తెలిపారు.

92 శాతం పింఛన్లు పంపిణీ పూర్తి

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం 92 శాతం పింఛన్లు పంపిణీ జరిగినట్లు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర తెలిపారు.కొత్తగా మంజూరైన వితంతు పింఛన్లు కలుపుకొని మొత్తం 3847 పింఛన్లకు గాను 3573 పింఛన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.పింఛన్ల పంపిణీని కమిషనర్ పర్యవేక్షించారు.

తల్లిపాలు అమృతంతో సమానం

విశాలాంధ్ర - నిజాంపట్నం : తల్లిపాలు అమృతంతో సమానం అని పల్లపట్ల ఐసీడీఎస్ సీడీపీఓ ఎం.అనసూయ అన్నారు.మండలంలోని నిజాంపట్నం శివపురం,అచ్యుతపురం అంగన్వాడీ కేంద్రాలలో శుక్రవారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలలో ముఖ్య అతిథిగా సీడీపీఓ ఎం. అనసూయ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్లు పిపిబి ప్రసూన,వెంకటరత్నం, అంగన్వాడీ కార్యకర్తలు వరలక్ష్మి,శ్రావణి, ఉష, గాయత్రి,విజయలక్ష్మి,రాజేశ్వరి తల్లులు పాల్గొన్నారు.

నూతన స్పౌజ్ పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - సంతమాగులూరు : వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్లు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని సంతమాగులూరు ఏఎంసీ ఛైర్మన్ తేలప్రోలు రమేష్ అన్నారు.శుక్రవారం మండలంలోని 22 పంచాయతీల్లో ఎంపికైన 157మందికి నూతనంగా పింఛన్లు పంపిణీ చేపట్టారు.ఏఎంసీ ఛైర్మన్ కొప్పరం, సజ్జాపురంలో పర్యటించి,లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. అలాగే మండల కేంద్రం సంతమాగులూరు,ఏల్చూరు,పాతమాగులూరు, పుట్టావారిపాలెం, మక్కెనవారిపాలెం,గురిజేపల్లి, తంగేడుమల్లి,కుందుర్రు,కొమ్మాలపాడు,వెల్లలచెరవు,కామేపల్లి, అడవి పాలెంలోనూ పింఛన్లు పంపిణీని పండగలా నిర్వహించారు.ఎంపీపీ ఎనుబర్ల యల్లమంద, తహశీల్దార్ రవిబాబు, ఎంపీడీవో జ్యోతిర్మయి, డిప్యూటీ ఎంపీడీవో శివరామకృష్ణప్రసాద్‌లతో పాటు ఇతరత్రా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా ఆయా గ్రామాలకు వెళ్లి నూతన పింఛన్ల పంపిణీలో భాగస్వాములయ్యారు. ఈకార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు సన్నెబోయిన గురుయాదవ్,సర్పంచులు జిర్రా విజయ బాబు, ఎం. రంగనాథబాబు, గుండపనేని సురేష్,దమ్ము వెంకటరమణ శ్రీను,మందా సూరిబాబు,డీసీ వైస్ ప్రెసిడెంట్ వల్లెం నాసరయ్య, మండల టీడీపీ నేతలు చేవూరి వాసురెడ్డి,దుద్దేల చిన్న గాలెయ్య, నక్కా వెంకటేశ్వర్లు,మక్కెన జగదీశ్ పాల్గొన్నారు.

హైర్ బస్ డ్రైవర్ల సమ్మె

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఆన్ కాల్ డ్రైవర్ల రిక్రూట్మెంట్‌లో హైర్ బస్సు డ్రైవర్లకు చీరాల డిపో మేనేజర్ జె.శ్యామల ప్రాధాన్యతను ఇవ్వక పోవడాన్ని నిరసిస్తూ స్థానిక బస్ స్టాండ్ ఆవరణలో హైర్ బస్సు వర్కర్స్ యూనియన్ మెరుపు సమ్మె నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటియు కార్యదర్శి ఎం.వసంత రావు మాట్లాడుతూ చీరాల డిపోలో 40కు పైగా బస్సులు అద్దె ప్రాతిపదికన నడుస్తున్నాయని వాటిపై ఆధార పడి 90 మందికి పైగా డ్రైవర్లు విధులు నిర్వర్తిస్తున్నారన్నారు.ఇటీవల ప్రకటించిన నోటిఫికేషన్‌లో కొత్త వారికి అవకాశం ఇచ్చి ఈ డ్రైవర్లకు ప్రాధాన్యం ఇవ్వక పోవడం దారుణమన్నారు. బాపట్ల,రేపల్లె,గుంటూరు,ఒంగోలు తదితర డిపోల్లో హైర్ డ్రైవర్ లకు ప్రాధాన్యతను ఇస్తుంటే చీరాలలో మాత్రం వారికి అవకాశం ఇవ్వడం లేదన్నారు.గత 15 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న వారికి ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యమివ్వాలన్నారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగుతుందన్నారు.హైర్ డ్రైవర్లు సమ్మెతో బస్సులు డిపోలకే పరిమితం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర - పర్చూరు : మండలంలో కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.లవన్న శుక్రవారం పంపిణీ చేశారు.మండల కేంద్రమైన పర్చూరులో డయాలసిస్ పేషెంట్లకు,వితంతువులకు పెన్షన్లను డిప్యూటీ కలెక్టర్ పంపిణీ చేశారు.ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్లు 8,224 ఉన్నాయని,నూతనంగా 179 కొత్త పెన్షన్లు మంజూరు కాగా వాటిలో రెండు డయాలసిస్ పేషెంట్లు పెన్షన్లు,177 వితంతు పెన్షన్లు మంజూరైనట్లు చెప్పారు. పర్చూరుకు చెందిన డయా లసిస్ పేషెంట్ శ్రీనివాసరావుకు రూ.10,000 పెన్షన్ పంపిణీ చేశారు.అలాగే మండలంలో మొత్తం 8,403 మంది పెన్షనర్లకు గాను వారికి రూ.3,50,42,500 పంపిణీ చేస్తున్నట్లు డిప్యూటీ కలెక్టర్ చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీ డీవో కొసనా సత్యనారాయణ,పర్చూరు పంచా యతీ కార్యదర్శి ఆళ్ళ మస్తాన్ రావు,వీఆర్వో యార్లగడ్డ శ్రీనివాస రావు,టిడిపి నాయకులు షేక్ షంషుద్దీన్,ఆకుల శ్రీనివాసరావు,తులసి శ్రీని వాసరావు,షేక్ బాబు, గడ్డిపాటి శ్రీనివాసరావు, రంగశెట్టి రవి,జగన్, లక్ష్మణుడులు పాల్గొన్నారు.



97 మందికి కొత్త పెన్షన్‌లు పంపిణీ

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలో మొత్తం 97 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరైనవని,వాటిని పంపిణీ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. అనంతవరంలో 15 మందికి టీడీపీ నాయకుడు గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ,సూరవరం పల్లెలో ఐదుగురుకు కోయ సతీష్, యనమదలలో, సింగ్ చంద్రశేఖర్,చింతపల్లిపాడులో కర్లపూడి నారాయణ స్వామి, యద్దనపూడిలో కనపర్తి నాగేశ్వరరావు 15 మందికి,గన్నవరంలో, నల్లపనేని రంగయ్య చౌదరి,పోలూరులో రాయపాటి సీతయ్య, వింజనం పాడులో వజ్జా సుబ్బరామయ్య పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోపూరి హనుమంతరావు,పోపూరి సాంబశివరావు,ఎం.రామేశ్వరరావు,గుత్తా వాసు, సూరిశెట్టి శ్రీనివాసరావు,షేక్ బాజీ,కొండల రాయుడు,రావూరి రాధా,రావూరి బుద్ధ బాబు,అనోకు,సుధాకర్,శ్రీను,సతీష్,వీఆర్వో శేషు బాబు,వెల్ఫేర్ అసిస్టెంట్ భారతి,షబీనా బేగం,డిటి ఎన్ శాంతి తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నిక శుక్రవారం పట్టణంలోని సుందర భవనంలో జరిగింది. యూనియన్ అధ్యక్షులుగా ఉసురు పాటి శామ్యూల్,కార్యదర్శిగా పి.ఆదామ్‌తో పాటు 12 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.

పేదలకు ఆర్థిక భరోసా పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల : పేదలు,దివ్యాంగులు, వృద్ధులు,వితంతువులకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకే కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్లను పంపిణీ చేస్తుందని 32 వ వార్డు ప్రెసిడెంట్,బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి అడే వంశీ అన్నారు.శుక్రవారం పట్టణంలోని 32వ వార్డులో తెదేపా నాయకులతో కలిసి ఆయన పింఛన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు సాగుతుందని ప్రతి కుటుంబం సంతోషంగా ఆనందంగా ఉండాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.పేదరికం లేని సమాజమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో కుటమి నాయకులు కార్యకర్తలు, పెన్షన్‌దారులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.